


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి



మంగళవారం 28 జనవరి 2025 4 పేజీలు


# నాగన్న మెట్ల బావిలో ప్రీ వెడ్డింగ్ షూటింగ్‌ల బిజి

- నాగన్న మెట్ల బావి ఐదంతస్తుల అందాలను తిలకించేందుకు ఆసక్తి చూపుతున్న పర్యాటకులు



**సూర్య లింగంపేట్**

లింగంపేట్ నాగన్న మెట్ల బావి ప్రీ వెడ్డింగ్ షూటింగులతో బిజీ అవుతుంది. సోమవారం నాగన్న మెట్ల బావి ప్రాంతంలో వివిధ జిల్లాలో నుంచి విచ్చేసిన కాబోయే వధూవరుల ప్రీ వెడ్డింగ్ షూటింగ్ లు (మిగతా 2లో)



## బిజెపి నాయకుడు దారుణ హత్య

- భార్య హత్య చేయించిందంటున్న కుటుంబీకులు



**సూర్య- బిక్కనూర్**

మండలంలోని మల్లుపల్లి గ్రామ బిజెపి సీనియర్ నాయకుడు మాలే నారాయణ (36) సంగారెడ్డి జిల్లా హత్నూర్ మండలం ఖానాపూర్ శివారులో దారుణ హత్యకు గురయ్యాడు. కుటుంబీకులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నారాయణ హత్నూర్ మండలంలో సొసైటీలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. కాగా నారాయణ భార్య మాలే లక్ష్మి మండల బిజెపి పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా పని చేస్తూ మల్లుపల్లి గ్రామంలో నివసిస్తుంది. నారాయణ ఈనెల 24వ తేదీ తనకు అకౌంటెంట్ పని ఉందని భార్య లక్ష్మికి చెప్పడంతో అక్కడికి వెళ్లిన నారాయణ భార్య లక్ష్మి వెళ్లిన రోజే నారాయణ కనిపించక పోవడంతో అక్కడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులకు సోమవారం ఖానాపూర్ శివారులో డంపింగ్ యార్డు వద్ద దుర్వాసన రావడంతో స్థానికులు ఫిర్యాదు చేయడంతో, పోలీసులు ఆ ప్రాంతంలో పరిశీలించగా గుర్తుతెలియని శవం అత్యంత కిరాతకంగా చంపి గోనే సంచిలో పడివేసి ఉంది. మృతుని వద్ద లభించిన ఆధారాలను పోలీసులు సేకరించడ ంతో మండలంలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన నారాయణగా గుర్తించారు. కాగా మాలే నారాయణను మృతుని భార్య లక్ష్మి మరో ముగ్గురితో కలిసి చంపించిందని కుటుంబీకులు ఆరోపించారు. ఆమెకు మరో వ్యక్తితో వివాహేతర సంబంధం ఉండడంతో నారాయణను (మిగతా 2లో)

## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలి

- జిల్లా కమిటీ సమావేశంలో కలెక్టర్ ఆదేశం
- పాల్గొన్న ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ
- డీ.అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

గంజాయి, క్లోరోఫామ్, అల్ప్రాజోలం వంటి మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతూ, నిరంతరం నిఘాను కొనసాగించాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ హాజరై, జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి (మిగతా 2లో)




## కూరగాయల సాగుపై సమీక్షించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**సూర్య బోధన్**

నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్లో రైతులతో కూరగాయల సాగుపై ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. నంతరం మీడియాతో మాట్లాడుతూ అర ఎకరం వేసే రైతులకు ప్రభుత్వం తరఫున సబ్సిడీ సగం ఇప్పిస్తామని అన్నారు. అలాగే అగ్రికల్చర్ ఆఫీసర్‌లు (మిగతా 2లో)



## ప్రజావాణి లో వచ్చిన పెండింగ్ అర్జీలను పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ (మిగతా 2లో)



# పోషణ లోపం తగ్గించడంపై నివారించడం శిక్షణ..

**సూర్య రాజంపేట**

పిల్లల్లో పోషణ లోపం తగ్గించడం నివారించడం గురించి శిక్షణ కార్యక్రమం రాజంపేట మండల సమాఖ్య కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడింది. ఐదేళ్ల లోపు పిల్లల్లో పెరుగుతున్న పోషణ లోపం సమస్యను పరిష్కరించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతో ముఖ్యమైనదని %చీ×=ఖా=, ఖచీ×జజుఖీ, రాజు=ా% సంస్థలు గుర్తించి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించాయి. డీపీఎం రమేష్ బాబు, మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్, మరియు ఏపీఎం సాయిలు శిక్షణలో పాల్గొని, గర్భధారణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పిల్లల



మొదటి రెండు సంవత్సరాల్లో ఆహారం మరియు తల్లిపాల ప్రాముఖ్యతపై వివరించారు. 1000 రోజుల (గర్భధారణ 270 రోజులు, మొదటి సంవత్సరం 365 రోజులు, రెండవ సంవత్సరం 365 రోజులు) ప్రాధాన్యతను వివరించి, ఈ సమయంలో సరైన పోషక ఆహారం, తల్లిపాలు, వ్యాధుల నిరోధానికి మందులు అందించడం వల్ల పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలియజేశారు. శిక్షణలో సీసీలు శ్రీనివాస్, రమేష్, భాగయ్య, స్వామి, వీవోఏలు, ఎంఎస్ కార్యదర్శి, కోశాధికారి, గ్రామ సంఘం సభ్యులు పాల్గొన్నారు. తల్లిపాలు అందించడం, సరైన పోషకాహారం అందించడం, వ్యాధులను నిరోధించే చర్యల గురించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ శిక్షణలో స్పష్టంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం గ్రామాల్లో తల్లులు మరియు కుటుంబాలను కలిగి, పిల్లల ఆరోగ్యం పట్ల అవగాహన పెంచడంలో దోహదపడుతుందని తెలిపారు.

## కమిషన్ ఇవ్వడంలేదని కలెక్టర్ కు ఫిర్యాదు

**సూర్య- బిక్కనూర్**



తనకు కమీషన్? ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, మండల కేంద్రంలోని ఎస్?బీఐ సర్వీస్? పాయింట్? నిర్వాహకుడు కైరంకొండ ఆంజనేయులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.తాను 2018 డిసెంబర్?లో గ్రామంలో సర్వీస్? పాయింట్? పెట్టుకున్నట్లు చెప్పారు.2020 నుంచి కమీషన్? డబ్బులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఆర్బీవో సమావేశంలో కమీషన్ విషయం అడిగితే ఏమైనా చేసుకోండని మాట్లాడారని తెలిపారు. తనకు న్యాయం చేయాలని కలెక్టర్?ను కోరారు.



## నేత్రపర్వంగా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని బాగిర్తిపల్లిలో సోమ వారం మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం నేత్రపర్వంగా కొనసాగింది.గ్రామ ముదిరాజ్ సంఘ సభ్యులు,గౌడ సంఘ సభ్యులు సంయుక్తంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవమూర్తులను గ్రామంలో ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ ఆవరణలో కళ్యాణాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు, మాజీ గ్రామ ఉపసర్పంచ్ గంగయ్య గారి నర్సింలు, మాజీ సర్పంచులు జంగం శ్రీశైలం, స్వామి, ముదిరాజ్ సంఘ సభ్యులు, గౌడ సంఘ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు..

## పంచాయతీ ఎన్నికలకు సామాగ్రి సిద్ధంగా ఉంచాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిశ్ సంగ్వాన్**

**సూర్య కామారెడ్డి**




రానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సామాగ్రి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమ వారం సాయంత్రం జిల్లా ఎస్పీ కార్యాలయం సమీపంలోని గోదాము లోని పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఉపయోగించే సామాగ్రిని, బ్యాలెట్ బాక్స్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం నుండి సరఫరా అయిన పంచాయతీ ఎన్నికలకు వినియోగించే కవర్లు, వివిధ రకాల ఫారాలు, బ్యాలెట్ బాక్స్ లు, ఇతర సామాగ్రిని భద్రంగా ఉంచాలని, మండలాల వారీగా సరఫరా చేయుటకు సిద్ధం చేయాలనీ తెలిపారు. అదేవిధంగా బ్యాలెట్ బాక్స్ లకు పెయింటింగ్ వేయించాలని, అవసరం అయితే మరమ్మతులు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, పంచాయతీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో సోమవారం ప్రజావాణి..

**సూర్య రాజంపేట**



రాజంపేటలో సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కామారెడ్డి ఆదేశాలతో వివిధ ముఖ్యాంశాలపై చర్చ జరిగింది. ముఖ్యంగా, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో తహసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో రఘురాం, ఎం.ఏ.ఓ. శృతి, ఎం.ఈ.ఓ. పూర్ణచందర్, వెటర్నరీ సర్జన్ అనిల్ రెడ్డి, సెల్ఫ్ ఏపీఎం సాయిలు, ఎక్సైజ్ పీసీ శరత్ కుమార్ సహా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు..



## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని వినతి

**సూర్య- నవీపేట్**

కేంద్ర ప్రభుత్వం 2026 లో ప్రవేశపెట్టబోయే ప్రభుత్వ ఉపాధ్యాయులకు నష్టం చేసే కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ వెంకటరమణ కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగులను మరోసారి మోసగించడం కోసమే కేంద్ర ప్రభుత్వం ఏకీకృత పెన్షన్ విధానం (యుపిఎస్) ను ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి తెస్తుందని పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పిఆర్టియు మండల అధ్యక్షుడు పెద్దల భూమయ్య మాట్లాడుతూ.. సిపిఎస్ విధానంతో ఉపాధ్యాయులకు నష్టం జరుగుతుంది కాబట్టి సిపిఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేసేందుకు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని ఆ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని అన్నారు. హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు గోపిడి రవీందర్, మేక సుధాకర్ రెడ్డి, గంగోనే శ్రీనివాస్, లోక ప్రవీణ్ రెడ్డి, దేవారెడ్డి, రాధా, రాకేష్ రెడ్డి, ఎం అశోక్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు సామాన్యులకు అందేనా

**సూర్య బాల్కొండ**



మండలానికో ఊరంటే ఏడాది అయినా పూర్తి కావు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి బిఆర్ఎస్ పార్టీ బాల్కొండ మండల ఉపాధ్యక్షులు షాహిద్ డిమాండ్ చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు మండలానికి ఒకటే ఊరుని అనుకోవడం ఎంతవరకు సరైంది అదే ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ

## కామారెడ్డి జిల్లాలో జాబ్ మేళా

**- జిల్లా ఉపాధి కల్పనాధికారి బీపీ మధుసూదన్**

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలో జాబ్ మేళాను ఈనెల 29న బుధవారం రోజున నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి బీపీ మధుసూదన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. జిల్లాలోని వరుణ్ మోటార్స్ మరియు పేటీఎం సెంటర్లలో పలు పోస్టులు ఉన్నట్లు ఆయన అన్నారు. ఈ పోస్టులకు ఎస్ఎస్సి నుండి బీటెక్ వరకు చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలన్నారు వీరికి జీతం 13 వేల నుండి 30 వేల వరకు ఉంటుందని ఆయన అన్నారు. ఈ ఉద్యోగాలకు 18 సంవత్సరాలు నిండి 30 సంవత్సరాల లోపల వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు అర్హులని అన్నారు. ఈ జాబ్ ఇంటర్వ్యూలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు పూర్తి బయోడేటా తో ఆధార్ కార్డు విద్యార్హత సర్టిఫికెట్లు ఫోటోలతో హాజరుకావాలని సూచించారు మరింత సమాచారం కొరకు 9885453222/7093339893 నంబర్లకు సంప్రదించాలని ఆయన అన్నారు

## మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పాలక వర్గం పదవి కాలం పూర్తి కావడంతో కలెక్టర్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది. ఈ మేరకు కలెక్టర్ బాధ్యతలు స్వీకరించరు ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర అధికారులు కలెక్టర్ కు పుష్ప గుచ్చలు అందించి స్వాగతం పలికారు.

## పిఆర్ టీయు బాల్కొండ ఆధ్వర్యంలో బాల్కొండ తహసిల్దార్ కు వినతిపత్రం అందజెత

**సూర్య బాల్కొండ**



కేంద్ర ప్రభుత్వం సిపిఎస్ కు బదులుగా ప్రవేశపెట్టిన యూపిఎస్ ను వ్యతిరేకిస్తూ, తెలంగాణ ప్రభుత్వం యుపిఎస్ లో చేరవద్దనీ, మేనిఫెస్టో లో పెట్టిన విధంగా వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ, పిఆర్ టీయు బాల్కొండ మండల అధ్యక్షులు వేల్పూర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాల్కొండ ఆధ్వర్యంలో బాల్కొండ తహసిల్దార్ కు వినతిపత్రం అందజెత

## మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పాలక వర్గం పదవీ కాలం పూర్తి కావడంతో కలెక్టర్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కలెక్టర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర అధికారులు కలెక్టర్ కు పుష్ప గుచ్చాలు అందించి అభినందనలు తెలియజేశారు.

## అనుమానాస్పద స్థితిలో కూలి మృతి

**సూర్య రెంజల్**

అనుమానాస్పద స్థితిలో పొలంలో పడి కూలి మృతి చెందినట్లు బోధన్ రూరల్ సిఐ నరేష్ తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాల్లోకి వెళితే రెంజల్ మండలంలోని తాడిబిలోలి గ్రామానికి చెందిన ఏషా ప్రశాంత్ 28 అనే యువకుడు గ్రామానికి చెందిన పద్మశాలి కిషన్ పొలంలో ఎరువులను చల్లెందుకు వెళ్లిగా ఎరువుల బస్తాను ను ఎత్తుకొని వెళ్తుండగా ఓడ్డు పైనుండి పొలంలో పడి ఉండడంతో బుడదలో కురకపోవడంతో గమనించిన పొలం యజమాని కూలి ని ఆసుపత్రికి తరలించగా అప్పటికే కూలీ మృతి చెందినట్లు తెలిపారని సిఐ పేర్కొన్నారు. మృతుడి బావ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొనీ దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ తెలిపారు.

# సరస్వతి పుత్రికకు సన్మానం,నగదు పురస్కారం

సూర్య,లింగంపేట్

సరస్వతి పుత్రిక విద్యార్థి ఆదిబాకు ఆదివారం కొండ విఠల్ శాలువ కప్పి ఘనంగా సత్కరించి 1000 రూపాయల నగదు పురస్కారం అందించారు.లింగంపేట్ మండలంలోని నల్లమడుగు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మోహిన్ కుమార్తె 2023-2024 సంవత్సరంలో నల్లమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక ప్రతిభ కనబరచడంతో విద్యార్థికి గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని



కీర్తిశేషులు కొండ లక్ష్మి జ్ఞాపకార్థం ఆమె భర్త కొండ విట్టల్ నగదు పురస్కారం అందించారు.2009 సంవత్సరం నుండి ఇప్పటివరకు ప్రతిసంవత్సరం నల్లమడుగులో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు 500 నగదు పురస్కారం అందించారు.2025 సంవత్సరం నుండి10 వ తరగతిలో ప్రతి సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు 1000 రూపాయలు ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు.ప్రతి సంవత్సరం 10 వ తరగతి విద్యార్థులకు ప్రతిభకు పురస్కారం అందిస్తున్న కొండ విఠల్ ను గ్రామస్తులు, పలువురు అభినందించారు.

## రైతు భరోసకు దరఖాస్తులు స్వీకరణ

సూర్య,లింగంపేట్



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట గ్రామంలో సోమవారం వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాకేష్ రైతు భరోసా దరఖాస్తులను తీసుకున్నారు. కొత్త పట్టా పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని రైతులకు ఏఈఓ సూచించారు. రైతు భరోసా పథకానికి కావలసిన పత్రాలు రైతు భరోసా అప్లికేషన్ ఫారం,తోపాటు పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, తీసుకొని దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. సోమవారం రోజున 41 దరఖాస్తులు వచ్చినట్టు ఆయన వెల్లడించారు.



## డ్రైవర్ అనుభవాలు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలి రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి

సూర్య, కామారెడ్డి

కామారెడ్డి విద్యాసంస్థల డ్రైవర్స్ నిశ్శబ్దులు అని వారి అనుభవాలు సమాజానికి ఉపయోగపడేలా రహదారి భద్రత ప్రచారకర్తలుగా వ్యవహరించాలి. అని జిల్లా రవాణా అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా ఎస్. పి. ఆర్ స్కూల్ లో నిర్వహించిన కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా విద్యాసంస్థల డ్రైవర్స్ మరియు లారీ డ్రైవర్స్ ని ఉద్దేశించి ప్రసంగించారు.ఇ అవగాహన కార్యక్రమంలో కళాబృందం ఆధ్వర్యంలో గీతలాపన మరియు వీడియోలా ద్వారా ప్రమాదాలు జరగటానికి కారణాలు వివరిస్తూ కార్యక్రమం ప్రారంభించారు.. జె. శ్రీనివాస్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజూ మనం వెళ్ళే మార్గం అని అశ్రద్ధ మరియు అతినమ్మకంతో ఉదాసినంగా వాహనాలు నడుపరాదు అని విద్య సంస్థల డ్రైవర్స్ కి సూచనలు చేసారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్. టి. ఏ. మెంబెర్ అజాజ్ ఖాన్, ఎస్. పి. ఆర్ స్కూల్ కరెస్పాండంట్ మారుతీ రావు, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ ఆర్. నాగలక్ష్మి మరియు అత్యంత శ్రద్ధాసక్తులతో కార్యక్రమంలో పాల్గొన్న డ్రైవర్స్ కి, ఎస్. పి. ఆర్ స్కూల్ యాజమాన్యం కి రవాణా శాఖ అధికారులు ధన్యవాదములు తెలిపారు.

## అరుదైన శస్త్రచికిత్స చేసి 8 కిలోల కణితి నీ తొలగించిన డాక్టర్ రవీంద్ర మోహన్

సూర్య, కామారెడ్డి



కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డిలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సోమవారం తీవ్ర కడుపు నొప్పితో గున్కుల్ గ్రామం నుండి అబేధాబేగం అనే రోగి వచ్చింది. కడుపునొప్పితో బాధపడుతున్న రోగి నీ ఆసుపత్రి సర్జన్ డాక్టర్ రవీంద్ర మోహన్ సిటీ స్కానింగ్ చేశారు కడుపు స్కానింగ్ ద్వారా, కణితిని గుర్తించి శస్త్ర చికిత్స ద్వారా ఆపరేషన్ చేశారు. అనంతరం డాక్టర్ రవీంద్ర మోహన్ మాట్లాడుతూ రోగి కడుపులో 8 కిలోల కణితిని తొలగించినట్లు తెలిపారు. రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు.

## బడి బయట పిల్లలను బడిలో చేర్పించిన రిసోర్స్ పర్సన్

- ఓపెన్ టెన్త్,ఇంటర్ దరఖాస్తు చివరి తేది ఈ నెల 29

సూర్య, లింగంపేట్



లింగంపేట్ మండలంలోని రాంపల్లి కొనతాండలో బడి బయట పిల్లల సర్వే కొనసాగుతున్నట్లు మండల రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ తెలిపారు. సోమవారం తండాలో 4 గురు బడి బయట పిల్లలను గుర్తించారు .విద్యార్థులను బడి మానేయడానికి కారణాలు తెలుసుకొన్నారు.తమ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగలేనందున మధ్యలో బడిమానేసినట్లు తెలిపారు.విద్యార్థులు 19 సంవత్సరాల కంటే ఉండడంతో ఓపెన్ స్కూల్ లో చేరాలని విద్యార్థుల తల్లి,దండ్రులకు అవగాహన కల్పించామన్నారు. విద్యార్థులు ఓపెన్ స్కూల్ చేరడానికి ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. ఓపెన్ టెన్త్,ఓపెన్ ఇంటర్ లో చేరడానికి ఈ నెల 28 చివరి తేదన్నారు. ఓపెన్ టెన్త్,ఓపెన్ ఇంటర్ లో చేరడానికి గతంలో చదివిన బోనఫైడ్, కులం, ధృవీకరణ పత్రం,ఆధార్ కార్డు,పాస్ ఫోటో సైజ్ ఫోటో అవసరం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బడి బయట పిల్లలు నందు, సుభాష్, శేఖర్, మహేష్,విద్యార్థుల తల్లి దండ్రులు జీరి,సేవ్య, హన్ని,గోవింద్ పాల్గొన్నారు.




## సిపిఎం రాష్ట్ర 4 మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి

సూర్య, కామారెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిపిఎం మహాసభలు సంగారెడ్డి లో మూడవ రో జు జరుగుతున్న సభలో కామారెడ్డి జిల్లా రాజకీయ పరిస్థితులు పార్టీ కార్యక్రమాల గురించి ప్రతినిధుల అభిప్రాయాన్ని మహాసభకు వివరించడం జరిగింది. కామారెడ్డి జిల్లాలో గతం కంటే ప్రజాసంఘాల ఉద్యమంపెరిగిందని జిల్లాలో పోడు భూములు ఇండ్ల స్థలాలు పోరాటాలు ప్రజా సంఘం ఆధ్వర్యంలో విజయాలు సాధించమన్నారు. ఇంకా కామారెడ్డి జిల్లాలో బలమైన ఉద్యమం నిర్మించాల్సిన అవసరం ఉందని కామారెడ్డి జిల్లాలో వేల ఎకరాలఆసైండ్ భూమి అన్యాక్రాంతమైందని ఇంకా జిల్లాలో రైతులు కార్మికులు కర్షకుల సమస్యలపై ప్రధానంగా జిల్లాలో బీడీ పరిశ్రమలో దోపిడీ చేస్తున్న బీడీ కంపెనీ ఈ దేశాయితో పాటు అన్ని కంపెనీల పై రాజీలేని పోరాటాలను రూపకల్పన చేసుకుంటామన్నారు. ఈ సభలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వెంకట్ గౌడ్ కొత్త నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందం

సూర్య,లింగంపేట్

లింగంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమ వారం కేంద్ర బృందం సభ్యులు సందర్శిం చారు.ఆస్పత్రిలో వసతులపై అందిస్తున్న సేవలు, ఆసుపత్రికి అందవలసిన వసతులపై వైద్యాధికారిణి అడిగి తెలుసుకున్నారు. అట్టి వివరాలను కేంద్ర కుటుంబ సంక్షేమ శాఖకు పంపనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు వైద్యులు తంగు, ఏజె ఫ్రాన్సిస్ జావిర్, లింగంపేట్ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు,సిబ్బంది ఫరీదా, పద్మజ,యాదగిరి,ప్రదీప్,సుభాష్,గీత, తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ కు అవార్డు రావడం అభినందనీయం మాజీ ఎంపీపీ పసలడి బాలమణి

సూర్య, కామారెడ్డి

జాతీయ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం అభినందనీ యమని మాజీ ఎంపీపీ పసల్డి బాలమణి అన్నారు. సోమవారం కామారెడ్డి జిల్లాలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం చాలా సంతోషకరమైన విషయమని తెలియజేస్తూ మందకృష్ణ మాదిగ ఎన్నో పోరాటాల త్యాగ ఫలితమే మాదిగలకే కాకుండా 40 ఏళ్ల ప్రజా జీవితంలో 30 ఏళ్ల సామాజిక ఉద్యమం అంటరాని జాతికి ఆత్మగౌరవ నేర్పిన నేత.... ఆరోగ్యశ్రీ సృష్టికర్త.. వికలాంగ్ర పెన్షన్ ప్రదాత.. వృద్ధుల వితంతుల దిక్కై.... తెలంగాణ అమరుల కుటుంబాల భరోసాయి.. తెల్ల రేషన్ కార్డుల అన్నం ఎత్తుకై.. ఆడబిడ్డలకు సాంఘిక భద్రతను సాధించిన మందకృష్ణ మాదిగ సామాజిక ఉద్యమ వాగు వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవతాజీ మాజీ ఎంపీపీ మాజీ మహిళా రాష్ట్ర అధ్యక్షులు పసలడి బాలమణి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బట్ట వెంకట రాములు పొట్టి గిని శంకర్ ఆర్ భాగయ్య నడుపుల రామస్వామి ఎర్ర శివరాజ్ ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పత్రి కార్యకర్త పనిచేయాలి

- మేడపాటి ప్రకాష్ రెడ్డి

సూర్య, బోధన్

బోధన్ నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి నిలదీయాలని మేడిపాటి ప్రకాష్ రెడ్డి బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ఏ ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదని అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని ప్రశ్నించాలని బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడిపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మేకల సంతోష్, వివిధ మండలాల అధ్యక్షులు కాశిపాక బాలరాజు, గోపికృష్ణ, ఇంద్రకరణ్, గోపి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

సూర్య- నవీపేట్:

మండలంలోని నాళేశ్వర్ గ్రామానికి చెందిన చిన్నదొడ్డి రాజేందర్ (35) మద్యానికి బానిసై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులను వివరాలు కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఇతరులు అందజేసిన సమాచారం మేరకు గ్రామానికి వెళ్లి విచారణ జరుపుతున్నామని ఏఎస్ఐ మోహన్ రెడ్డి తెలిపారు.

## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందం

సూర్య,లింగంపేట్

లింగంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమ వారం కేంద్ర బృందం సభ్యులు సందర్శిం చారు.ఆస్పత్రిలో వసతులపై అందిస్తున్న సేవలు, ఆసుపత్రికి అందవలసిన వసతులపై వైద్యాధికారిణి అడిగి తెలుసుకున్నారు. అట్టి వివరాలను కేంద్ర కుటుంబ సంక్షేమ శాఖకు పంపనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు వైద్యులు తంగు, ఏజె ఫ్రాన్సిస్ జావిర్, లింగంపేట్ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు,సిబ్బంది ఫరీదా, పద్మజ,యాదగిరి,ప్రదీప్,సుభాష్,గీత, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో జాబ్ మేళా

- జిల్లా ఉపాధి కల్పనాధికారి బీపీ మధుసూదన్

సూర్య, కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలో జాబ్ మేళాను ఈనెల 29న బుధవారం రోజున నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి బీపీ మధుసూదన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. జిల్లాలోని వరుణ్ మోటార్స్ మరియు పేటీఎం సెంటర్లలో పలు పోస్టులు ఉన్నట్లు ఆయన అన్నారు. ఈ పోస్టులకు ఎస్ఎస్సి నుండి బీటెక్ వరకు చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలన్నారు వీరికి జీతం 13 వేల నుండి 30 వేల వరకు ఉంటుందని ఆయన అన్నారు. ఈ ఉద్యోగాలకు 18 సంవత్సరాల నిండి 30 సంవత్సరాల లోపల వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు అర్హులని అన్నారు. ఈ జాబ్ ఇంటర్వ్యూలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు పూర్తి బయోడేటా తో ఆధార్ కార్డు విద్యార్హత సర్టిఫికెట్లు ఫోటోలతో హాజరుకావాలని సూచించారు మరింత సమాచారం కొరకు 9885453222/7093339893 నంబర్లకు సంప్రదించాలని ఆయన అన్నారు